ఇంటర్ సప్లిమెంటరీలో 54.12 శాతం ఉత్తీర్ణత

హనుమకొండ చౌరస్తా, జూన్ 24 : ఇంటర్మీడియట్ అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ ఫలితాలు సోమవారం విడుదలయ్యాయి. జిల్లాలో ద్వితీయ సంవత్సరంలో 4,937 మందికి 2,672(54.12శాతం) మంది ఉత్తీర్ణత సాధించగా, ఫస్ట్ ఇయర్‌లో 12,694 మందికి 8,856(69.77 శాతం) మంది పాసైనట్లు డీఐఈవో గోపాల్ తెలిపారు.

29 నుంచి బీపీఈడీ సెమిస్టర్ పరీక్షలు

హనుమకొండ చౌరస్తా, జూన్ 24 : కేయూ పరిధిలో బీపీఈడీ నాలుగో సెమిస్టర్ పరీక్షలు ఈ నెల 29 నుంచి జరుగుతాయని పరీక్షల నియంత్రణాధికారి ప్రొఫెసర్ నర్సింహాచారి తెలిపారు. ఈ నెల 29, జులై 1న, 3, 5న ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు యూనివర్సిటీ కాలేజీ ఆఫ్ ఎడ్యుకేషన్, యూనివర్సిటీ కాలేజీ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్, బొల్లికుంట వాగ్దేవి కాలేజీ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్, శ్రీనివాస రామానుజన్ కాలేజీ బీపీఈడీ వడ్డేపల్లి, ఎస్సార్, బీజీఎన్ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ ఖమ్మం, యూనివర్సిటీ కాలేజీ ఫిజికల్ ఎడ్యుకేషన్ ఖమ్మంలో జరుగుతాయని వివరించారు.

జులై 10న డీఈఐఈడీ, డీపీఎస్ఈ ప్రవేశ పరీక్ష

హనుమకొండ చౌరస్తా, జూన్ 24 : రెండు సంవత్సరాల డీఈఐఈడీ(డిప్లొమా ఇన్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్), డీపీఎస్ఈ(డిప్లొమా ఇన్ ప్రీ స్కూల్ ఎడ్యుకేషన్) కోర్సులో ప్రవేశానికి ఈ నెల 30లోగా దరఖాస్తు చేసుకోవాలని డీఈవో అబ్దుల్ హై తెలిపారు. అర్హత పరీక్షలో అభ్యర్థులు 50 శాతం, ఎస్సీ, ఎస్టీ, వికలాంగులు 45 శాతం మార్కులు పొంది ఉండాలని, 1-9-2024 నాటికి 17 ఏళ్లు నిండిన వారు దరఖాస్తు చేసుకోవాలని, జులై 10న ఆన్‌లైన్‌లో ప్రవేశ పరీక్ష నిర్వహిస్తామని తెలిపారు. వివరాలకు http://deecet.cdse.telangana.inలో సందర్శించాలని కోరారు.

నేడు మండలస్థాయి క్రీడాకారుల ఎంపిక

దామెర, జూన్ 24 : క్రీడా పాఠశాలల్లో ప్రవేశం కోసం మండల కేంద్రంలో విద్యార్థులను మంగళవారం మండల స్థాయికి ఎంపిక చేయనున్నట్లు ఎంఈవో రమాదేవి తెలిపారు. మండల పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లోని 4, 5వ తరగతి విద్యార్థులు మాత్రమే ఈ ఎంపికకు అర్హులని పేర్కొన్నారు. 2015 సెప్టెంబర్ 1 నుంచి 2016 ఆగస్టు నెల 31లోపు జన్మించి ఉండాలని తెలిపారు.

IN THE COURT OF HON'BLE PRINCIPAL SENIOR CIVIL JUDGE AT: HANAMKONDA
O.S. No. 720 of 2022
Between:
Smt. Mandala Varalaxmi ...Plaintiff
AND
1. Anna Kumara Swamy
2. Kothapally Swamy ...Defendants
NOTICE
To,
Kothapally Swamy, S/o. Narsaiah, Aged 42 years, Occ: Business, R/o. H.No.3-13, Mogilicherla Village, Geesugonda Mandal, Warangal District **(Defendant No.2)**
Take notice that the plaintiff herein filed the above suit for recovery of money, against you. Earlier notices sent to you were not served on you and returned as un-served, so the above suit is posted to 12-07-2024 for your appearance. So be present either personally or through an advocate on the above date before the above Hon'ble Court, at 10.30 AM, failing which the matter will be determined in your absence by way of ex-parte.
//BY ORDER OF THE COURT //
Sd/- **K.NARSIMHA RAO,** B.A., L.L.M., I.R.P.M.,
K.INDIRA.N. RAO, M.A., L.L.M.,
Advocates, Subedari, HNK. Cell: 9849138909.
narsimharaokakirala@.gmail.com

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
WANTED
★నవ్యశ్రీ మహిళా వెల్ఫేర్ సొసైటీ వరంగల్ CBOలో పని చేయుటకు అనుభవజ్ఞులైన అకౌంటెంట్స్ కావలెను. NGO's లో CBOలలో అనుభవం కలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. Qly: Commerce & Tally Accounting Package. సంప్ర: 9059149058, 9959209627.
NTW-00
లీజు / కిరాయి
★ HNK, అదాలత నుండి K.L.N. రోడ్‌కు వెళ్ళే మెయిన్ రోడ్, (S.V.కాలనీ) రోడ్ నెం.5, 1st, 2nd, 3rd అంతస్థుల భవనం 1650Sft కిరాయికి/ లీజు ఇవ్వబడును. (న్యూ బిల్డింగ్) సంప్ర || 9502879612.
KMM_11687
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
For Classified Ads
Please Contact...
9182777552 HANAMKONDA
9182777563
9182777618 WARANAGAL
9182777556 JAYASHANKAR BHUPALPALLY
9182777559 MULUGU
9182777135 JANGAON
9182777565 MAHABUBABAD
9182777557

గ్రీవెన్స్‌కు భారీగా అర్జీలు

- **వివిధ సమస్యలపై 193 వినతులు**
- **స్వీకరించిన కలెక్టర్ ప్రావీణ్య**


కలెక్టరేట్‌లో ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తున్న కలెక్టర్ ప్రావీణ్య, అధికారులు

హనుమకొండ, జూన్ 24 : హనుమకొండ కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్‌కు భారీగా దరఖాస్తులు వచ్చాయి. జిల్లా నలుమూలల నుంచి అధిక సంఖ్యలో బాధితులు తరలివచ్చి బారులు తీరారు. వివిధ శాఖలకు సంబంధించిన సమస్యలపై 193 వినతులు వచ్చినట్లు కలెక్టరేట్ అధికారులు తెలిపారు. కలెక్టర్ ప్రావీణ్య, అదనపు కలెక్టర్లు రాధికాగుప్తా, వెంకట్‌రెడ్డి విజ్ఞప్తులు స్వీకరించారు. గ్రీవెన్స్ వినతులను పరిశీలించిన కలెక్టర్ వెంటనే పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. హసన్‌పర్తి మండలం అనంతసాగర్‌కు చెందిన మెట్టె బొందయ్య తన కొడుకులు అన్నం పెడతలేరని, తనకు న్యాయం చేయాలని కలెక్టర్‌కు మొర పెట్టుకున్నారు. అలాగే, శాయంపేట పత్తిపాకకు చెందిన రాజిరెడ్డి పింఛన్ రావడం లేదని కలెక్టర్‌కు విన్నవించుకున్నారు.

ఎస్సారెస్పీ కాల్వ కబ్జాపై ఫిర్యాదు

శాయంపేట : శాయంపేటలో ప్రభుత్వ కార్యాలయానికి ఆనుకొని ఉన్న ఎస్సారెస్పీ కాల్వ భూమి కబ్జాకు గురైందని, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఏబీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు నాగుల పవన్ కల్యాణ్ కోరారు. ఈ మేరకు కలెక్టర్‌ను కలిసి ఫిర్యాదు చేశారు. కబ్జాకు సహకరించిన అధికారులపై కూడా చర్యలు తీసుకోవాలని కోరారు. నాయకులు నాలికె నవీన్, రాజేందర్, హేమంత్ ఉన్నారు.

గ్రీవెన్స్‌లో బాధితుల నుంచి వినతులు స్వీకరిస్తున్న గ్రేటర్ కమిషనర్ అశ్వినీ తానాజీ వాకడే

ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి
గ్రేటర్ కమిషనర్ అశ్వినీ తానాజీ వాకడే

వరంగల్, జూన్ 24 : గ్రీవెన్స్ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని గ్రేటర్ కమిషనర్ అశ్వినీ తానాజీ వాకడే అన్నారు. సోమవారం కార్పొరేషన్ కౌన్సిల్ హాల్‌లోప్రజల నుంచి వినతులను స్వీకరించారు. 40వ డివిజన్‌లోని ఉప్పరోని కుంట ప్రాంతంలో అసంపూర్తి డ్రైనేజీ నిర్మాణంతో డ్రైనేజీ నీరు, వరద నీరు ఇళ్లలోకి వస్తున్నదని కార్పొరేటర్ మరుపల్ల రవి, స్థానికులతో కలిసి కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. రూ.1.20కోట్లతో చేపట్టిన బాక్స్ డ్రెయిన్ పనులు మధ్యలో ఆగిపోయాయని కమిషనర్‌కు వివరించారు. అలాగే, హనుమకొండ మచిలీబజార్‌లో నిబంధనలకు విరుద్ధంగా సెల్ టవర్ ఏర్పాటు చేశారని, వెంటనే తొలగించాలని, వడ్డేపల్లి ఫిల్టర్ వెనుకవైపు ఉన్న గాయత్రీనగర్ కాలనీలో మౌలిక వసతులు కల్పించాలని స్థానికులు విన్నవించారు. వడ్డేపల్లి చెరువు కట్టను అనుకొని అపార్ట్‌మెంట్, ఫంక్షన్ హాళ్లకు పర్మిషన్లు ఇవ్వడంపై చీకటి రాజు ఫిర్యాదు చేశారు. అనంతరం కమిషనర్ అధికారులతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. శానిటేషన్ విభాగంలో 340, ఇంజినీరింగ్ 272, ఎలక్ట్రికల్ 124, పన్నులు 151, డీఆర్ఎఫ్ 45, పెన్షన్ 6, హార్టికల్చర్‌లో 157 ఫిర్యాదులు పెండింగ్‌లో ఉన్నాయని, తక్షణమే పరిష్కరించాలన్నారు. కాగా, గ్రీవెన్స్‌లో మొత్తం 154 వినతులు వచ్చాయి. అదనపు కమిషనర్ అనీసుర్ రషీద్, ఎస్ఈ కృష్ణారావు, సీఎంహెచ్‌వో రాజేశ్, సిటీ ప్లానర్ వెంకన్న, డీఎఫ్‌వో శంకర్‌లింగం, హెచ్‌వో రమేశ్, డిప్యూటీ కమిషనర్ కృష్ణారెడ్డి, డీసీపీ ప్రకాశ్‌రెడ్డి పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ వృద్ధురాలి మృతి

ఎల్కతుర్తి, జూన్ 24 : మండలంలోని దామెర గ్రామానికి చెందిన గాజుల లీలావతి (75) ఈ నెల 20న గడ్డి మందు తాగగా, చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందింది. ఎల్కతుర్తి ఎస్సై గోదారి రాజ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. లీలావతి 2 సంవత్సరాలుగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్నది. దీంతో జీవితంపై విరక్తి చెంది తన ఇంట్లోనే గడ్డి మందు తాగింది. గమనించిన కుమారుడు గాజుల రమేశ్ వెంటనే ఆమెను వరంగల్ ఎంజీఎం దవాఖానకు తరలించాడు. పరిస్థితి విషమించడంతో మృతి చెందింది. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు.

గుడుంబా విక్రేతలకు భారీ జరిమానా

భీమదేవరపల్లి, జూన్ 24 : గుడుంబా విక్రయిస్తున్న నలుగురు మహిళలకు తహసీల్దార్ ప్రవీణ్ కుమార్ రూ.1.80లక్షల జరిమానా విధించారు. మండలంలోని ముల్కనూరు సరిహద్దులో వడ్డెర కాలనీకి చెందిన లక్ష్మి, రేణుక, స్వరూప, కొమురమ్మ, సరోజన గుడుంబా కాస్తున్నారనే పక్కా సమాచారంతో ఈ నెల 18న ఎక్సైజ్ పోలీసులు దాడులు నిర్వహించారు. గమనించిన గుడుంబా తయారీదారులు పరికరాలు, వస్తువులను వదిలి పరారయ్యారు. పోలీసులు వీరిలో నలుగురిని పట్టుకుని తహసీల్దార్ ప్రవీణ్ కుమార్ ఎదుట హాజరుపర్చగా, భారీగా జరిమానా విధించినట్లు కాజీపేట ఎక్సైజ్ సీఐ చంద్రమోహన్ తెలిపారు. సరోజన పరారీలో ఉండగా ఆమెను త్వరలోనే పట్టుకుంటామని చెప్పారు. ఎక్సైజ్ ఎస్సై మమత, సిబ్బంది ఖలీల్, లాలయ్య, ఆయూబ్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ

భీమదేవరపల్లి, జూన్ 24 : మండలంలోని కొప్పూరు గ్రామంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకురాలు చీకట్ల జ్యోతి భర్త సురేందర్ ఇటీవల మరణించగా, ఆమె కుటుంబసభ్యులను సోమవారం మాజీ ఎమ్మెల్యే పొడితల సతీశ్ కుమార్ పరామర్శించి ఓదార్చారు. జడ్పీ చైర్మన్ మారెపల్లి సుధీర్ కుమార్, షరీఫొద్దీన్, రచ్చ సంపత్ పాల్గొన్నారు.

బాధితులను పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే సతీశ్ కుమార్

పాగొట్టుకున్న సెల్‌ఫోన్ల అప్పగింత

హసన్‌పర్తి, జూన్ 24 : పొగొట్టుకున్న సెల్ ఫోన్లను బాధితులకు హసన్‌పర్తి సీఐ సురేశ్ సోమవారం అప్పగించారు. హనుమకొండకు చెందిన జోడి సత్యనారాయణ(ఆర్టీసీ డ్రైవర్), ఎల్కతుర్తి వల్బపూర్‌కు చెందిన విద్యార్థి బుప్ల స్వాతి, హసన్‌పర్తికి చెందిన రైతు గాడ్ల యాదగిరి హసన్‌పర్తి పరిధిలో తమ ఫోన్లను పోగొట్టుకొని పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఆధునిక సాంకేతికతతో వాటి ఆచూకీ తెలుసుకొని బాధితులకు అప్పగించారు. కార్యక్రమంలో కానిస్టేబుల్ క్రాంతి, సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్ఎస్ఆర్ చైర్మన్‌కు పితృవియోగం

దామెర, జూన్ 24 : ఎన్ఎస్ఆర్ గ్రూప్స్ అధినేత నాయినేని సంపత్‌రావు తండ్రి నాయినేని రామారావు(82) అనారోగ్యంతో సోమవారం మృతి చెందారు. అతడికి కుమారుడు సంపత్‌రావు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఆయన స్వస్థలం రేగొండ మండలం కోటంచ. దామెర మండలం దుర్గంపేటలో స్థిర నివాసం ఏర్పరుచుకొని ఉంటున్నారు. కాగా, రామారావు మృతదేహాన్ని వర్ధన్నపేట, భూపాలపల్లి ఎమ్మెల్యేలు నాగరాజు, గండ్ర సత్యనారాయణరావు, మాజీ ఎమ్మెల్యేలు అరూరి రమేశ్, మార్తినేని ధర్మారావు, జడ్పీ మాజీ చైర్మన్ సాంబారి సమ్మారావు, నాయకులు బుద్ధె వెంకన్న, జక్కుల రాణీ రవీందర్, కునాటి సునీల్‌రెడ్డి సందర్శించి, నివాళులర్పించారు.

రామారావు (ఫైల్)

బాధితులకు మార్నేని పరామర్శ

ఐనవోలు, జూన్ 24 : బాధిత కుటుంబాలను టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు సోమవారం పరామర్శించారు. మండలంలోని లింగమోరిగూడేనికి చెందిన బుర్ర సత్తయ్య తాటిచెట్టుపై మృతి చెందగా బాధిత కుటుంబాన్ని సోమవారం మార్నేని పరామర్శించారు. మృతదేహం వద్ద నివాళులర్పించి, శవయాత్రలో పాల్గొన్నారు. అలాగే, మండల కేంద్రానికి చెందిన బొల్లేపల్లి నర్సమ్మ, తాటికాయల సామేల్, పోలెపాక కొమురమ్మ ఇటీవల మృతి చెందగా బాధిత కుటుంబాలను పరామర్శించారు. ఆయన వెంట మాజీ సర్పంచ్‌లు వెంకట్‌రెడ్డి, ఆరోగ్యం, మాజీ ఎంపీటీసీ మధుచంద్రగౌడ్, సొసైటీ మాజీ చైర్మన్ రాజ్‌కుమార్, మాజీ ఉప సర్పంచ్ శ్రీహరి, రాజశేఖర్, రాకేశ్‌రెడ్డి, డబ్బా శ్రీను ఉన్నారు.

పరామర్శిస్తున్న మార్నేని రవీందర్‌రావు

ఎండీ గూల్ పాషాకు అభినందన..

లింగమోరిగూడెం గ్రామానికి చెందిన ఎండీ గూల్‌పాషాను వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు అభినందించారు. ఆదివారం బుర్ర సత్తయ్య 60 మీటర్ల ఎత్తు ఉన్న తాటిచెట్టు పై మృతిచెందగా గూల్ పాషా ధైర్యంగా ముందుకు వచ్చి మృతదేహాన్ని తాళ్ల సహాయంతో కిందకు దించాడు. విషయం తెలుసుకున్న వారు గూల్ పాషాను సన్మానించి అభినందించారు.

నందనంలో కొండచిలువ కలకలం

ఐనవోలు, జూన్ 24 : మండలంలోని నందనంలో సోమవారం సాయంత్రం కొండచిలువ కనిపించడంతో గ్రామస్తులు భయాందోళనలకు గురయ్యారు. గ్రామాన్ని ఆనుకొని ఉన్న మర్రికుంట వద్ద ఆకేరు వాగు సమీపంలో సుమారు 10 అడుగుల కొండచిలువను గ్రామస్తులు గమనించారు. అది మర్రికుంట శివారులోని చెట్ల పొదల్లోకి వెళ్లిందని గ్రామస్తులు తెలిపారు. అటవీశాఖ అధికారులు కొండచిలువను పట్టుకోవాలని కోరుతున్నారు.

అర్హులందరికీ డబుల్ బెడ్ రూమ్‌లు ఇస్తాం

పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి
నియోజవర్గ అభివృద్ధిపై మేయర్ సుధారాణితో కలిసి సమీక్ష

సమీక్ష నిర్వహిస్తున్న ఎమ్మెల్యే నాయిని, మేయర్ సుధారాణి

వరంగల్, జూన్ 24 : పశ్చిమ నియోజవర్గంలో త్వరలోనే అర్హులైన వారందరికీ డబుల్ బెడ్ రూమ్‌లను అందజేస్తామని ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ కార్యాలయంలో మేయర్ గుండు సుధారాణి, కలెక్టర్ ప్రావీణ్యతో కలిసి పశ్చిమ అభివృద్ధి పనుల పురోగతిపై సమీక్ష నిర్వహించారు. వరద ముంపు నివారణ చర్యలపై అధికారులతో చర్చించారు. వర్షాకాలం నేపథ్యంలో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. భద్రకాళీ బండ్, ఆలయ మాడ వీధుల పనులు, కాళోజీ కళాక్షేత్రం నిర్మాణ పనుల్లో వేగం పెంచాలన్నారు. కాజీపేట ఆర్వోబీ పనులు వేగంగా పూర్తిచేయాలని ఆదేశించారు. ఇన్నర్ రింగ్ రోడ్, మాస్టర్‌ప్లాన్, వరంగల్ బస్‌స్టేషన్ నిర్మాణంపై చర్చించారు. సమావేశంలో గ్రేటర్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, అదనపు కలెక్టర్ రాధికాగుప్తా, ఆర్డీవో వెంకటేశ్, కుడా వీవో అజిత్‌రెడ్డి, గ్రేటర్ అదనపు కమిషనర్ అనీసుర్ రషీద్, డిప్యూటీ కమిషనర్ రవీందర్, సిటీ ప్లానర్ వెంకన్న, ఆర్అండ్‌బీ ఇన్‌చార్జి ఈఈ సురేశ్‌బాబు, ఇరిగేషన్ ఈఈ ఆంజనేయులు పాల్గొన్నారు.

ఆర్టిజన్ కార్మికుల సమస్యలు పరిష్కరిస్తా

సబర్బన్ : ఆర్టిజన్ కార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం వడ్డేపల్లిలోని పల్లా రవీందర్‌రెడ్డి భవన్‌లో ఆర్టిజన్ కార్మికుల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ నెల 28న నగరానికి సీఎం రేవంతర్‌రెడ్డి వస్తున్నారని, యూనియన్ ప్రతినిధి బృందాన్ని ఆయనకు కలిపించి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్ర సెక్రటరీ జనరల్ ఇనుగుల శ్రీధర్, 327 కంపెనీ వర్కింగ్ ప్రెసిడెంట్ నీలం ఐలేశ్, కంపెనీ అధ్యక్ష, కార్యదర్శులు మహేందర్‌రెడ్డి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

గుడిసెవాసులకు తక్షణమే పట్టాలు ఇవ్వాలి

కలెక్టరేట్ ఎదుట సీపీఎం ధర్నా

కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న సీపీఎం నేతలు

హనుమకొండ, జూన్ 24 : కిరాయి కట్టలేక ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేసుకొని నివాసముంటున్న ఇండ్లు లేని నిరుపేదలకు 58 జీవో ప్రకారం పట్టాలు, కరెంటు మీటర్లు, మౌలిక సదుపాయాలు కల్పించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి బొట్ల చక్రపాణి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఆర్ట్స్ కళాశాల ఆడిటోరియం నుంచి కలెక్టరేట్ వరకు ర్యాలీ తీసి, ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరంలో అనేక ప్రభుత్వ, చెరువు శిఖం భూములను రియల్ ఎస్టేట్ వ్యాపారులు కబ్జా చేసి వ్యాపారం చేస్తున్నారని ఆరోపించారు. వీరి నుంచి భూములను రక్షించడం కోసం ఇల్లు లేని నిరుపేదలను సమీకరించి మూడేళ్ల క్రితం సీపీఎం ఆధ్వర్యంలో గుడిసెలు వేశామన్నారు. ఇప్పటి వరకు ఆ ప్రాంతాల్లో కరెంటు, మంచినీరు, రోడ్డు మార్గం లేకపోయినా అక్కడే నివాసం ఉంటున్నారని, ప్రభుత్వం గతంలో ఇండెంట్ బాండ్ పేరుతో గుడిసెవాసులకు కరెంటు మీటర్లు ఇచ్చినట్లు ఇప్పుడు కూడా ఇవ్వాలన్నారు. 15 ఏండ్ల నుంచి నివాసముంటున్న భగత్‌సింగ్‌నగర్, పెద్దమ్మగడ్డ, జ్యోతిబసునగర్, సుర్జీత్ నగర్, ఎంఎన్ నగర్, జ్యోతిరావు పూలే నగర్ గుడిసెవాసులకు పక్కా ఇళ్లు నిర్మించాలన్నారు. అనంతరం కలెక్టర్ ప్రావీణ్యకు వినతిపత్రం అందజేశారు. సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ప్రభాకర్‌రెడ్డి, చుక్కయ్య, ఉప్పలయ్య, జిల్లా కమిటీ సభ్యులు వాంకుడోత్ వీరన్న, గొడుగు వెంకట్, నాయకులు గాదె రమేశ్, ఆలకుంట్ల యాకయ్య, పెండ్యాల రవి పాల్గొన్నారు.

'మెగా డీఎస్సీ ప్రకటించాలి'

హనుమకొండ చౌరస్తా, జూన్ 24 : ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎన్నికల హామీ మెగా డీఎస్సీ 25 వేల పోస్టులతో ప్రకటించాలని డిమాండ్ చేస్తూ డీఎస్సీ అభ్యర్థులు ఆందోళన చేపట్టారు. సోమవారం హనుమకొండకు చెందిన డీఎస్సీ అభ్యర్థులు హైదరాబాద్ జిల్లా కేంద్ర గ్రంథాలయాలు, ప్రైవేట్ స్టడీ హాల్స్ దగ్గర ప్లకార్డ్స్‌తో నిరసన వ్యక్తం చేశారు. డీఎస్సీని 90 రోజులపాటు వాయిదా వేయాలని డిమాండ్ చేశారు. టీచర్ల ప్రమోషన్ల ద్వారా ఏర్పడిన ఖాళీలను వెంటనే భర్తీ చేయాలన్నారు.

'నిబంధనలు పాటించని విద్యా సంస్థల గుర్తింపు రద్దు చేయాలి'

హనుమకొండ, జూన్ 24 : జిల్లా కేంద్రంలోనిబంధనలు పాటించకుండా నడుస్తున్న ప్రైవేట్ విద్యాసంస్థల గుర్తింపును రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు స్టాలిన్, మంద శ్రీకాంత్ డిమాండ్ చేశారు. సోమవారం అదనపు కలెక్టర్ రాధిక గుప్తాకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ.. నగరంలో విచ్చలవిడిగా వెలుస్తున్న కార్పొరేట్ విద్యా సంస్థలు ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి అధిక ఫీజులు వసూలు చేయడంతో పాటు పాఠ్యపుస్తకాలు, యూనిఫాం అమ్ముతున్నారని, జిల్లా విద్యాశాఖ అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. కార్యక్రమంలో జస్వంత్, సాయి, సందీప్, కల్యాణ్ పాల్గొన్నారు.

నేటి నుంచి పశువులకు టీకాలు

ఆత్మకూరు, జూన్ 24 : మండలంలోని అన్ని గ్రామాలల్లో వారం రోజుల పాటు ఆవులు, దుక్కిటెడ్లు, 3నెలలుపై బడిన ఆవు దూడలకు ఉచితంగా 'ముద్దచర్మ వ్యాధి' నిరోధక టీకాలు వేసేందుకు వైద్యశిబిరాలు నిర్వహిస్తున్నట్లు పశువైద్యాధికారి ధర్మానాయక్ తెలిపారు. సోమవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ.. ఈ వ్యాధి బారిన పడిన పశువుల ఒంటిపై దద్దులు ఏర్పడి, జ్వరం వచ్చి పాల దిగుబడి తగ్గడంతో పాటు మరో పశువుకు ఈ వ్యాధి సోకే అవకాశం ఉంటుందన్నారు. ఈ టీకా వేయించడం ద్వారా ఏడాది పాటు పశువుకు వ్యాధి సోకదన్నారు.

26న అదాలత్ నుంచి ర్యాలీ

హనుమకొండ, జూన్ 24 : అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగ దినోత్సవం సందర్భంగా ఈ నెల 26వ తేదీన హనుమకొండ అదాలత్ కూడలి నుండి హనుమకొండ కలెక్టరేట్ కార్యాలయం వరకూ ర్యాలీని నిర్వహిస్తున్నట్లు జిల్లా సంక్షేమ అధికారి మధురిమ తెలిపారు. సోమవారం కలెక్టరేట్‌లో అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అదాలత్ కూడలి వద్ద విద్యార్థులతో మానవహారం అనంతరం కలెక్టరేట్ వరకూ జరిగే ర్యాలీని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, కలెక్టర్ ప్రావీణ్య జెండా ఊపి ప్రారంభిస్తారని తెలిపారు. డీఎంహెచ్‌వో సాంబశివరావు, ఏసీపీ దేవేందర్‌రెడ్డి, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖాధికారి గోపాల్ పాల్గొన్నారు.

విద్యుత్ సమస్యల పరిష్కారానికి కృషి

దామెర, జూన్ 24 : విద్యుత్ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని హనుమకొండ రూరల్ డివిజన్ ఇంజనీర్ బి.సామ్యానాయక్ తెలిపారు. మండల కేంద్రం సమీపంలోని ఏఎన్ఆర్ గార్డెన్స్‌లో పరకాల విద్యుత్ సబ్‌డివిజన్ దామెర, పరకాల, నడికూడ, ఆత్మకూరు, శాయంపేట మండలాల సిబ్బంది సమావేశం సోమవారం జరిగింది. ముఖ్య అతిథిగా సామ్యానాయక్ మాట్లాడుతూ విద్యుత్ లైన్ల మరమ్మతు, ట్రాన్స్‌ఫార్మర్ సమస్యలు, లూజ్ లైన్లను వెంటనే సరిచేయాలన్నారు. సమావేశంలో ఏడీఈ దేవేందర్, ఏఈలు రమేశ్, సత్యనారాయణ, రవికుమార్, విశ్వప్రసాద్ పాల్గొన్నారు.

విద్యుత్ స్తంభాలపై చెట్ల కొమ్మలు తొలగింపు

'నమస్తే' కథనానికి స్పందన

కొమ్మలను తొలగిస్తున్న సిబ్బంది

శాయంపేట, జూన్ 24 : విద్యుత్ స్తంభాలను సరి చేసే పనిలో విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది సోమవారం నిమగ్నమయ్యారు. ప్రమాదం అంచున విద్యుత్ స్తంభం శీర్షికన 'నమస్తే తెలంగాణ'లో ప్రచురితమైన కథనానికి ఏడీఈ దేవేందర్ నాయక్ స్పందించారు. స్థానిక లైన్‌మన్ సంతోష్, విలేజ్ హెల్పర్ అరుణ్ కుమార్‌తో కలిసి విద్యుత్ స్తంభాలను తనిఖీ చేశారు. శాయంపేట శివారు నుంచి ఆరేపల్లి వరకు చెట్టుకొమ్మలు పెరిగి, ప్రమాదకరంగా మారిన సుమారు ఎనిమిది స్తంభాలను సరి చేశారు. అలాగే, కొత్తగట్టు సింగారం సమీపంలో వంగిపోయి ప్రమాదకరంగా ఉన్న స్తంభాన్ని అధికారులు పరిశీలించారు. విద్యుత్ శాఖ ఎస్ఈ వెంటనే స్తంభాన్ని సరిచేయాలని ఆదేశించారు. దీంతో ఆ స్తంభాన్ని తొలగించేందుకు చర్యలు చేపట్టారు. నమస్తే కథనంతో అధికారులు తక్షణ చర్యలు తీసుకోవడంపై ప్రజలు, రైతులు హర్షం వ్యక్తం చేశారు.

బ్రేక్‌డౌన్, ట్రిప్పింగ్‌లకు ప్రత్యామ్నాయ విద్యుత్ సరఫరా అందించాలి
ఎన్పీడీసీఎల్ సీఎండీ వరుణ్‌రెడ్డి

సబర్బన్, జూన్ 24 : బ్రేక్‌డౌన్, ట్రిప్పింగ్‌లు జరిగినప్పుడు ప్రత్యామ్నాయంగా విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలని ఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్‌రెడ్డి విద్యుత్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఎన్పీడీసీఎల్ భవన్ నోడల్ ఆఫీసర్లు, సర్కిల్ సూపరింటెండెంట్ ఇంజినీర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ లేనిచోట కొత్త లైన్ల ద్వారా అందించేందుకు చర్యలు తీసుకోవాలని, కనిష్ట స్థాయిలో బ్రేక్‌డౌన్‌లు, ట్రిప్పింగ్‌లు ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. పొడవాటి లైన్లు, ట్యాపింగ్ లైన్‌లు ఉన్న చోట ఫాల్ట్ ప్యాసేజ్